### హిందూ దేవాలయాలను

# ధార్మిక పరిషత్‌కు అప్పచెప్పాలి

- విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి
- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** హిందూ దేవాలయాలను ధార్మిక పరిషత్‌కు అప్పచెప్పాలని విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయి రెడ్డి అన్నారు. మంగళవారం కర్నూల్ నగరంలోని కుల సంఘాలు ధార్మిక సంఘాలు హిందూ ధార్మిక స్వచ్ఛంద సంస్థ అశేష హిందూ జన సంద్రోహం నడుమ తిరుమల తిరుపతి

మిగతా 2లో




విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన,ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 02 అక్టోబరు 2024 పేజీలు 8







- నేను పరిగెత్తుతా.. అధికారులను పరిగెత్తిస్తా
- నిధులన్నీ జలగన్న దోచుకెళ్లారు..
- రౌడీరాజ్యాన్ని సాగనంపాము ప్రజల నమ్మకం వమ్ముకాదు..
- కులాలకు తగు న్యాయం చేస్తాం..మందు బాటిల్ రూ.90 లకే
- కర్నూలులో పరిశ్రమలు, హైకోర్టు బెంచ్ తీసుకొస్తా
- పోలవరం నుండి గోదావరి జలాలు సీమకు అనుసంధానం చేస్తాం
- విజన్ 2047తో రాష్ట్రం అంతా అభివృద్ధి..
- పుచ్చకాయలమడను స్వర్ణ గ్రామం చేస్తా..
- ప్రజా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**ఎమ్మిగనూరు, ప్రతినిధి / ఆలూరు/ పత్తికొండ టౌన్ మేజర్‌న్యూస్ :** అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు తీసుకోవడానికి మరోమారు 1995 నాటి ముఖ్యమంత్రిగా తనను చూస్తారని, అధికారులను పరుగులు పెట్టిండం జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో పిన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లు పాలన అందించిన జలగన్న నిధులను దోచుకె ళ్లారని దుయ్యబట్టారు.. రౌడి రాజ్యం సాగనంపిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకుంటాం అన్నారు. ప్రజల నమవమ్ము చెయ్యకు బుడగజంగాలు, మాదాసి, మాదారి కురువలతో పాటు వాల్మీ కుల కులాల సమస్యను తీరుస్తాం..100 కోట్ల నిధులతో మందుబాబులను మద్యం సేవించకుండా ప్రణాళిక చేపడుతున్నాం..అర్థికంగా వారు దెబ్బతినకుండా కుటుంబాలు సజావుగా నడుపుకునేందుకు మద్యం

మిగతా 2లో

## 1995 సీఎం చంద్రబాబును

# మళ్లీచూస్తారు..



ప్రజా వేదిక సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### రెవెన్యూ 'బదిలీలు'..

# 'కాసుల' వర్షం

- కలెక్టర్ కార్యాలయ కేంద్రంగా కలెక్షన్..!
- చక్రం తిప్పిన ఆ నలుగురు
- కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రైవేటు సైన్యం
- అనుయాయులకు కీలక పోస్టులు
- ఎమ్మెల్యేల సిఫారుసులు కాదని పోస్టింగ్‌లు
- తెదేపా ప్రజా ప్రతినిధుల్లో తీవ్ర అసహనం
- ప్రతిపాదనల మేర బదిలీలు కోరుతున్న ఎమ్మెల్యేలు
- విఆర్‌ఓ పోస్టుకు అత్యధికంగా రూ.లక్ష
- రెగ్యులర్ మరియు ఆర్‌ఎస్ డిటిలను వదలని కలెక్షన్ కింగ్స్
- కథ జిల్లా కేంద్రం..స్క్రీన్‌ప్లే అసోసియేషన్ ప్రతినిధులు..డైరెక్షన్ కలెక్టరేట్ కీలక అధికారి

2లో




నంద్యాల కలెక్టరేట్ కార్యాలయం

# త్వరలోనే టమోటా ప్రాసెసింగ్ యూనిట్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లాలో త్వరలోనే టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నెల కొల్పుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పుచ్చకాయలమడ గ్రామంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రజా వేదిక కార్యక్రమంలో మంత్రి టి.జిభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నందుకే దేవుడు మనకు సీఎంగా

మిగతా 2లో




మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ.భరత్

### 15 ఏళ్ల జల ప్రళయం..

# నెరవేరని పునరావాసం కలలు

- నాటి వరద బాధితుల జీవితాలకు గూడేది
- బ్రతుకు చిద్రం..భయంతో జీవనం
- తలరాత మారని వైనం..తల దాచుకునేదెలా..
- తుంగభద్ర తీరంలో దుర్భర జీవితాలు
- ప్రభుత్వాల తీరుతో తుంగభద్ర తీరం వెలవెల..

2లో



# రెవెన్యూ 'బదిలీలు'..'కాసుల' వర్షం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కొత్త జిల్లా నంద్యాలలో రెవెన్యూ బదిలీలు ఒక ప్రవాసంలా మారిపోయాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఒకటి తలిస్తే క్షేత్రస్థాయిలో భిన్నమైన ఫలితాలు పొందారు. ఎమ్మెల్యే సిఫారసులను కాదని కొందరు పోస్టింగ్‌లు దక్కించుకున్నారు. ఒక విఆర్‌ఓ పోస్టుకు అత్యధికంగా రూ.లక్ష వసూలు అయింది. ప్రతి విఆర్‌ఓకు ఒక రేట్‌ను పెట్టి మరి వసూలు చేశారు. రెవెన్యూశాఖలో సాధారణ బదిలీలు కొందరికి కాసుల వర్షం కురిపించాయి. కలెక్టర్ కార్యాలయ కేంద్రంగా కలెక్షన్ జరిగాయి. బదిలీల ప్రక్రియ మొదలైన నాటి నుంచి కలెక్టర్ కార్యాలయ కేంద్రంలో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మరీ ముగించాయి జిల్లా కేంద్రంలో కథను మొదలుపెట్టి రెవెన్యూ శాఖలోని కొన్ని అసోసియేషన్ల ప్రతినిధులు స్కీన్‌ప్లే రచించి కలెక్టరేట్ కీలక అధికారి డైరెక్షన్‌లు శుభం కార్డు వేశారు. తమ అనుయాయులకు కీలక పోస్టింగ్‌ల్లో పాగా వేయించారు. రెవెన్యూలోని ఆ నలుగురు కనుసన్నల్లోనే బదిలీల కలెక్షన్ తంతు సాగినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. రెగ్యులర్, రీ సర్వే డిటిలను కలెక్షన్ కింగ్‌లు వదల లేదు. ప్రతిపాదనల మేరకు బదిలీలు జరగకపోవడతో ఎమ్మెల్యేలు తీవ్ర అసహనంతో రగిలిపోతున్నారు. జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యే తమ ప్రతిపాదనల మేరకు బదిలీలు జరగాలని పట్టుబడుతుండటంతో పరిపాలనా సౌలభ్యం అంటూ బూచిని చూపిస్తున్నారు. జిల్లాకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు కొత్తగా బాధ్యతలు చేపట్టడంతో రెవెన్యూ బదిలీల్లో కాసుల వర్షానికి రెడ్ కార్పెట్ పరిచినట్లు అయింది. జిల్లాలో రెవెన్యూలో కీలక స్థానాలు, కీలక పోస్టింగ్‌లు బట్టి రోజు రోజుకు మలుపు తిరుగుతున్న బదిలీలు కలెక్షన్ కింగ్‌లకు కాసులు వర్షం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సా..గిన, సా..గుతున్న వైనంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల జిల్లాలో సాధారణ బదిలీలు దాదాపు పూర్తి అయ్యాయి. కీలకశాఖైన రెవెన్యూలో బదిలీలు డిప్యూటీ తహసిల్దార్లు మొదలుకొని రీ సర్వే తహసిల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఆ తరువాత విఆర్‌ఓ వరకు బదిలీలు ఒక జాతరను తలపించాయి. ప్రజాప్రతినిధులు ఒకటి అనుకుంటే జిల్లా యంత్రాంగంలోని కీలక ఉన్నతాధికారులు తాము తలచిన సిద్ధాంతాన్ని కొన్నింట అమలు చేసి పై చేయి సాధించారు. బదిలీల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే రెవెన్యూలోని కొన్ని అసోసియేషన్లలోని కొందరు ప్రతినిధులు తమ వ్యూహాన్ని అమలు చే సి విజయం సాధించారు. అసోసియేషన్ల ప్రతినిధులుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో సంబంధాలు కలిసి వచ్చాయి. ఆ పరిచయాలనే పెట్టుబడిగా పెట్టి బదిలీల కాసుల వర్షంలో తిలా పాపం తలా పిడికెడు పంచుకున్నారు. జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ప్రతినిధులు 50 శాతం సైతం అమలు కాని పరిస్థితిని ఎదుర్కొన్నారు. బదిలీల ఉత్తర్వులు వెలువడిన ప్రతిసారి తమ ప్రతిపాదనల మేరకు జరగలేదని జిల్లా ఉన్నతాధికారులతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి. ఇద్దరు ముగ్గురు ప్రజాప్రతినిధులు తమ ప్రతిపాదనలు ఒకటికి రెండు సార్లు జిల్లా ఉన్నతాధికారి నేరుగా, ఫోనోలో సంప్రదించి అమలు చేయించుకున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు బదిలీల విషయం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. తమ ప్రతిపాదనలు మేరకు బదిలీలు ఉండాలని కొందరు ఎమ్మెల్యేలు పట్టుబడుతుండటంతో రెవెన్యూ ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న పొరుగు నియోజకవర్గం నుంచి జిల్లా కేంద్రానికి రావడానికి విఆర్‌ఓ ఒకరు అక్షరాల రూ.లక్ష చెల్లించినట్లు తెలుస్తోంది. ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి వలస వచ్చిన విఆర్‌ఓలతో ఆయా నియోజకవర్గాల్లోని విఆర్‌ఓలు పొరుగు నియోజవర్గాలకు తరలి వెళ్లాల్సి వచ్చింది. ఒక నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒకటి కోరుకుంటూ జిల్లా ఉన్నతాధికారులు ప్రతి మండలంలో అందుకు భిన్నమైన ఫలితాలను బహుమానంగా అందించారు. కీలక నియోజకవర్గంలో మార్పులు, చేర్పులతో బదిలీలు మూడు సార్లు విడుదల చేయాల్సి వచ్చింది. జిల్లా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక నియోజకవర్గంలో కీలక పోస్టింగ్‌లో మంత్రి సిఫారస్ లేకుండా భర్తీ చేశారు. మంత్రి సదరు ఉద్యోగిని చేర్చుకోవద్దని జిల్లా ఉన్నతాధికారులను కోరడంతో ఆ ఉద్యోగిని పొరుగు నియోజకవర్గానికి బదిలీ చేశారు. రెవెన్యూ అసోసియేషన్‌లలో కీలక అధ్యక్ష కార్యదర్శులకు మాత్రమే జిల్లా కేంద్రంలో ఉండే వెసలుబాటు ఉంటుంది. అయితే ఒక అసోసియేషన్‌లో కీలక పదవుల్లో కొందరు జిల్లా కేంద్రాల్లోనే తమ పోస్టింగ్‌లను దక్కించుకున్నారు. కొన్ని మండలాల్లో కీలక అధికారులను రెండు సంవత్సరాలు పూర్తి కాకుండటం ఒక వైపు, ఎమ్మెల్యే ప్రతిపాదన లేకపోయినా స్థానాలను మార్చి ఆయా స్థానాల్లో తమ అనుయాయులను తెచ్చి పెట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ కలెక్టరేట్ కేంద్రంగానే బదిలీల మాయజాలం జరగడం కొసమెరుపు అయితే...కొత్త జిల్లా కావడంతో జిల్లాకు సర్వోన్నతాధికారులు కొత్తగా రావడంతో అప్పటికే జిల్లా కేంద్రంలో పాగా వేసిన కలెక్టరేట్ కీలక అధికారి బదిలీల సూచనలు చెప్పిందే వేదంగా అమలు జరిగిపోయాయి.

## హిందూ దేవాలయాలను ధార్మిక పరిషత్‌కు అప్పచెప్పాలి



(మొదటి పేజి తరువాయి)

ప్రసాద తయారీలో కల్తీ జరిగిందన్న వార్త నేపథ్యంలో బీహెచ్పీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నంది రెడ్డి సాయి రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజానికి కలదు గురి చేసే ఈ సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ చేర్చితో విచారణ జరిపించి హిందువులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దశాబ్దాల కాలంగా రాజులు మహా రాజులు, జమీందారులు ఇచ్చిన వేలాది ఎకరాలతో ఎంతో వైభవంగా ధార్మికపరిషత్తుల ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా శోభిల్లిన దేవాలయాలు నేడు దేవాదాయ – ధర్మాదాయ శాఖ దేవాలయాలపై అజమాయిషీ ప్రారంభిచిన నాటినుండి హిందూ సనాతన ధర్మం, దేవాలయ వ్యవస్థ సర్వనాశనమైంది.ఆలయాల్లో దేవుడంటే నమ్మకమే లేని అన్యమతస్తులు దేవాలయాల ఉద్యోగాల్లో చేరి అవినీతి,లంచగొండి తనం, బంధుప్రీతి విపరీతంగా పెరిగి పోయి దేవాలయాల వ్యవస్థనే నాశనం చేశారనీ దుయ్యబట్టారు.రాష్ట్రీయం స్వయం సేవక్ సంఘ్ కర్నూలు నగర సంఘచాలక్ వీ.ఆర్.హాస్పిటల్ అధినేత వాసురెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజంలోని సమస్యలు తొలగిపోవాలంటే హిందు సంఘటనే మార్గమని , హిందువులంతా కలిసిహిందూ సమాజానికి వచ్చే అన్ని సమస్యలను పరిష్కరించు కోవాలని పిలుపునిచ్చారు.అనంతరం డీ.ఆర్.ఓ. ద్వారా రాష్ట్ర గవర్నర్ కి వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లలితా పీఠం స్వామి సుబ్బి స్వామి, వెల్దుర్తి శ్రీ ఆంజనేయ స్వామి సమితి స్వామి కడిమెట్ల ఆంజనేయ స్వామి, రాష్ట్ర సహకార్యదర్శి ప్రాణేష్, కోశాధికారి సందడి మహేష్, సహకోషాధికారి గూడా సుబ్రహ్మణ్యం, ధర్మం ప్రసార్ కన్వీనర్ ఏ.వి.ప్రసాద్, మాతృ శక్తి– దుర్గావాహిని,రిషచక్ర సేవికా సమితి, బ్రాహ్మ ణ,మరాఠా, జంగం మహేశ్వర,వీరశైవ ,శ్రీశైల సత్రం సత్రం శివ స్వాముల సంఘం, గోదాగోగులం, శ్రీలలితాపీఠం మాతృమూర్తులుతదితర సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ చేతులమీదుగా రేనాటి సూర్య చంద్రుల సేవా సమితికి అవార్డు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సేవా సంస్థలకు అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. ఉయ్యాలవాడ రేనాటి సూర్య చంద్రుల కమిటీ సభ్యుడు దూదేకుల బాబుకు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, నంద్యాల రెడ్ క్రాస్ ఛైర్మెన్ దస్తగిరి పర్ల, స్టేట్ కమాండెంట్ డాక్టర్ అరవింద్ సింగ్, రామకృష్ణ కళాశాల అధినేత డాక్టర్ రామకృష్ణా రెడ్డీల చేతుల మీదగా ఈ పురస్కారాలను అందుకున్నారు.

**SANTHIRAM ENGINEERING COLLEGE (AUTONOMOUS)**
Approved by AICTE-New Delhi. Permanently Affiliated to JNTUA, Ananthapuramu.
Accredited by NAAC "A" Grade, Accredited by NBA (ECE & CSE)
An ISO 9001:2015 Certified Institution, 2(f) & 12(B) recognition by UGC Act,1956
NH-40, NANDYAL- 518501, A.P. Ph.: 9866308475 / 9989129091

**Category- B & SPOT Admissions Notification for I Year MBA & I Year MCA**

Applications are invited from the eligible candidates for admission into I year MBA & I Year MCA Courses, under **Category – B** Seats for the Academic Year 2024-25. The last date to submit the filled in application and payment of tuition fee along with required certificates is **07.10.2024 (Monday). and**

The eligible candidates are required to attend in person along with Original certificates and requisite Fee on **03.10.2024 (Thursday)** at 9.30 AM for **Spot admissions.**

Application form and other guide lines for **spot and Cat-B admissions** can be obtained from the College Office or download from the College website: **www.srecnandyal.edu.in.**

These admissions will be made as per the guidelines of the Convener, APICET-2024 and subject to ratification by the competent authority.
PRINCIPAL

## త్వరలోనే టమోటా ప్రాసెసింగ్ యూనిట్

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబు నాయుడును ఇచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడంతో ఇప్పుడిప్పుడే అభివృద్ధివైపు అడుగులు పడుతున్నాయన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్పటికీ ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచి లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. పింఛన్ దారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా టాప్ లో ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ సీఎం చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా యంత్రాంగం మొత్తం కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇక అన్న క్యాంటీన్లు పేదల కు ఎంతో ఉపయోగపడుతున్నట్లు మంత్రి చెప్పారు. పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు ఎప్పటికీ నిలిచిపోతాయ న్నారు. ఇక టమోటా పంటను ఎక్కువగా సాగు చేసే ఈ ప్రాంతంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ఉన్న వివాదాలను పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే యూనిట్ నెలకొల్పుతామన్నారు.

## టీడీపీ సభ్యత్వం ప్రక్రియపై శిక్షణ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ప్రక్రియ ఎలా చేపట్టాలనే అంశంపై ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం టీడీపీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. స్థానిక కుర్ని కల్యాణమండపంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## 1995 సీఎం చంద్రబాబును చూస్తారు..

(మొదటి పేజి తరువాయి)

బాటిల్ 90 రూపాయలకు అందించడం జరుగుతుందన్నారు. 990 కోట్ల నిధులు అందించి గ్రామ పంచాయితీలను ఆదుకుంటున్నాం.. గత ప్రభుత్వం దర్మార్గంగా పంచాయితీ నిధులు అందకుండా పల్లె అభివృద్ధిని కుంటుపడేలా చేశారని ఆరోపించారు. కర్నూలు జిల్లాను పరిశ్రమల హబ్‌గా మార్చడం జరుగుతుందన్నారు. అంతేకాక హైకోర్టు బంచ్ ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. దీపావళి నాడు మీకు దీపం పథకం అందించిన తనే ఉచ్చిత గ్యాస్ సిలెండర్ అందించే పథకం ఆరంభించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి జలజీవన్ మిషన ద్వారా స్వచ్ఛమైన తాగునీరు కొలాయిల ద్వార అందిచే కార్యక్రమం చేపడతాం అన్నారు. విజన్ 2047 నాటికి దేవంలో రాష్ట్ర అగ్రస్థానంలో ఉండేలా ప్రణాళికలు రచించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. డిసెంబర్



నాటికి పరీక్షలు పెట్టి డిఎస్సీ ద్వారా 16347 ఉద్యోగాలు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల హామీల్లో మాటిచ్చిన యువతకు ప్రభుత్వ, ప్రభుత్వ, ప్రైవే ట్ గా 20 లక్షల ఉద్యోగాలు అందించి తీరుతాం అన్నారు. పోలవరంతో కృష్ణ, పెన్నానదికి గోదావరి నీళ్లు అందించి రాయలసీమను సశ్యశామలం



చేస్తాం.. గుండ్రేవుల, వేదావతి, ఆర్‌డిఎస్ అందించి సాగునీటి కష్టాలు తీరుస్తాం.. తుంగభద్ర జలాలు గేటు తెగిపోయి జలాశయంలో నీరు అన్ని వృదా అవుతుంటే యుద్ధప్రాదిపదకన డ్యాం గేటు వేయించిన ఘనత మనదన్నారు. కర్నూలు – బళ్లారి హైవే రహదారి ఏర్పాటు చేయిస్తాం.. టెక్నాలజి ఉపయోగించుకుని



డ్రోన్లతో శ్రమను తగ్గించేస్తాం అన్నారు. పుచ్చకాయలమడ గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.అందుకు సంబందించిన ప్రణాళికలు రూపొందించాలని ఇక్కడి నాయకులకు , కలెక్టర్‌కు ఆదేశిండం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మంత్రి కెయి కృష్ణమూర్తి, మంత్రిటీజీ.భరత్,ఎంపి బస్తిపాటి నాగారాజు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,సోమిశెట్టి వెంకటేశ్వర్లు,కె.యి శ్యాంబాబు,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,గుడిసె క్రిష్ణమ్మ,మీనాక్షి నాయుడు, వీరభద్రగౌడు,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జీ మాధవరం రాఘవేంద్ర రెడ్డి,బొగ్గుల దస్తగిరి,విష్ణువర్ధన్‌రెడ్డి, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.



### ప్రభుత్వాస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న మహిళకు

# పింఛన్ పంపిణీ

**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం,ఉల్లిందకొండ గ్రామానికి చెందిన మహిళ రామిజాబి కర్నూలు ప్రభుత్వ కంటి వైద్యశాలలో కంటి చికిత్స తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పింఛన్ పంపిణీలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ఉలిందకొండ బూత్ ఇంచార్జి కరీం బాషా,గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ అందచేశారు. ఈ సందర్బంగా రమిజాబీ పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి,ఉలిందకొండ బూత్ ఇంచార్జి కరీం బాషా,సచివాలయ డిజిటల్ సెక్రటరీ శశిధర్ యాదవ్ కృతజ్ఞతలు తెలియచేశారు.



# ఓటు నమోదుకు మరో అవకాశం

### కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి



**కర్నూలు ఎడ్యుకేషన్ :** నగరంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువత కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్టు కర్నూల్ అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలలో బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాపై వెరిఫికేషన్ చేస్తారని అన్నారు. చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారి ఓటు హక్కును తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 250 డెత్, 450 డబల్ ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, వాటిని తొలగిస్తున్నామని తెలిపారు. నవంబర్ నెలలో ఓటు నమోదుపై స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తామని అందులో తప్పుల సవరణకు, కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు కూడా కుటుంబంలో ఎవరైనా చనిపోయిన వారు ఉంటే స్వచ్ఛందంగా ఓటర్ జాబితా నుంచి తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### వేదావతి, నగరడోణ ప్రాజెక్టులకు

# నిధులు అందించండి : వీరభద్ర గౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు కేటాయించాలని వేదావతి,నగర డోన ప్రాజెక్టు లకు నిధులు విడుదల చేయాలని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. మంగళవారం పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి విచ్చేసిన చంద్రబాబు కు వారు వినతిపత్రం అందించారు. అలాగే చిప్పగిరి మండలంలో ఏబిసి కెనాల్ కు తూము ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి 167 పనులు నిలిచిపోయాయని వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

# రైతులు వేసిన ప్రతి పంటను తప్పక నమోదు చేయాలి

### - జిల్లా వ్యవసాయాధికారి

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** రైతులు వేసిన ప్రతి పంటను వ్యవసాయ సిబ్బంది తప్పక నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి మురళి కృష్ణ మరియు డోన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అశోక్ వర్ధన రెడ్డి పంట నమోదు చేసిన పొలాలను తనిఖీ చేశారు. వ్యవసాయ సహాయకులు చేసిన పంట నమోదును క్రాస్ చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి జి.కిరణ్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.




# భూ సేకరణ చట్టాలు అమలు చేయాలి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేసి నష్ట పరిహారం అందివ్వాలని సిపిఎం పార్టీ నాయకులు రత్నమయ్య రామచంద్రుడు డిమాండ్ చేశాడు. మంగళవారం పార్నపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ మహాసభకు ఏర్పాటు చేసారు. సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం పార్టీ మూడు సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాలు ఆందోళన సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించి, గ్రామంలో రైతులు కార్మికులు ఇళ్లస్థలాలు డ్రైనేజీ తదితర సమస్యలపై పోరాటాలు నిర్వహించామని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ కార్యదర్శిగా రాజు పార్టీ సభ్యులుగా వాసు నాగరత్నం, వాసు బాబు, మధు ,మహేష్ సుధాకర్ రెడ్డి తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

### కంది పంటలో ఎండుతెగులు గూడు పురుగు నివారణ చర్యలపై

# రైతులకు అవగాహన



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** కంది పంటలో ఎండు తెగులు పురుగు నివారణ చర్యలపై వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గొర్లగుట్ట బేతంచెర్ల ఒకటి సచివాలయాలలో రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కంది పంటను సంరక్షించుకోవాల్సిన వాటిపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అసిస్టెంట్ అధికారి ప్రసాద్ రావు సిరికల్చర్ పథకాల గురించి గురించి వివరించారు. బేతంచెర్ల సచివాలయంలో వెటర్నరీ ఏడి వసంత లక్ష్మి పశు సంవర్ధక శాఖా గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బెన్నీ రాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రజ్ఞా, ఎంపిఈఓ మాధ లక్ష్మమ్మ పాల్గొన్నారు.




# అక్రమంగా తరలిస్తున్న కలప,వెదురు కర్రలు పట్టివేత



సైకిల్లు ,కలప ను స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:-** నారపుకుంట సెక్షన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న కలపను,వెదురు కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝా తెలిపారు. ఉన్నతాధికారుల నుండి వచ్చిన సమాచారం మేరకు మొబైల్ పార్టీ ,తన సిబ్బంది తో మంగళవారం నారపురెడ్డి పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించగా సైకిళ్లపై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకున్నట్లు నాసిర్ ఝా తెలిపారు. అటవీ అధికారులను చూసి ముద్దాయిలు పరారయ్యారని,పట్టుకున్న 1950 వెదురు కర్రలు,6 కలప దుంగలను గాజులపల్లి డిపోకి పంపించినట్లు తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా అటవీ సంపదని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాసిర్ ఝా హెచ్చరించారు. ఈ దాడులలో ఫారెస్ట్ అధికారులు తేజ,రామేశ్వరి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ప్రసన్న,హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బుడ్డా



జడ్పీటిసి మృత దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో మృతి చెందిన మాజి జడ్పీటిసి వెంకటరాముడు, కరివేన గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబాలను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామానికి చెందిన మాజి జడ్పీటిసి వెంకటరాముడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి భరోసా నిచ్చారు. అలాగే మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలకల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పొలం పిలుస్తుంది




**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ఓర్వకల్లు కన్నమడకల గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యం లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటిసి రంగనాథ్ గౌడ్ టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పత్తి ఆముదము వరి పంట పొలాలను సందర్శించి ఆయా పంటల్లో వచ్చే శీతకాల తెగుళ్లు వాటిని వారిని గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడవ తేదీ నుండి అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులు సబ్సిడీ సెనగల కోసం పేర్లు నమోదు చేసుకోవాలని సెనగలు క్వింటాం పూర్తి ధర 9400 25 శాతం రాయితీ 2350 రూపాయలు వర్తిస్తుందని రైతులు 7050 రూపాయలు చెల్లించాలని కావున ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి కన్నమడకల సుధాకరయ్యా ఏఈవోలు భాస్కర్ మధు రైతు సేవ కేంద్రం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు జేఎన్టీయూఏ జట్టు ఎంపిక



**పాణ్యం, మేజర్ న్యూస్:** జాతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు జేఎన్టీయూఏ జట్టు ఎంపిక పోటీలు మంగళవారం నిర్వహించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలను జేఎన్టీయూఏ స్పోర్ట్స్ డైరెక్టర్ జోజి రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో జేఎన్టీయూ పరిధిలోని 30 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 139మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన మహిళా జట్టు నవంబర్ లో కేరళ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ క్రీడల్లో పాల్గొంటారు. బెంగళూరు క్రైస్ట్ యూనివర్సిటీ లో జరిగే పోటీలలో పురుషుల జట్టు పాల్గొంటున్నట్లు కళాశాల పిడి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై చంద్ర ప్రసాద్, ఎంపిక కమిటీ సభ్యులు కడప డిఎస్డిఓలు జగన్నాథరెడ్డి, శ్రీనివాసరావు, పీడీలు నరసింహారావు, కోదండరాముడు, నవీన్ కుమార్, నాయక్ చంద్రారెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

### జియారత్ కార్యక్రమాలతో

# ముగిసిన ఎల్లార్తి గురుశిష్యుల ఉరుసు ఉత్సవాలు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన గురు శిష్యులు హజరత్ షాషావలి,హజరత్ శేక్షావలి తాతల ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జియారత్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. 362వ ఉరుసు ఉత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. జియారత్ కార్యక్రమం దివంగత పిఠాధిపతి ఆహ్మద్ ఖాద్రీ తనయుడు నూర్‌బాబా,భక్తులు నిర్వహించారు. ఉత్సవాలను వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ సుహేల్,ఈఓ ఇమ్రాన్ పర్యవేక్షణలో జరిగాయి. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఆలూరు సిఐ శ్రీనివాస్‌నాయక్, ఎస్ఐ బాలనరసింహులు గటి పోలీసు బంధోబస్తును నిర్వహించారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసినందుకు గ్రామ సర్పంచ్ చాముండేశ్వరి. ఎస్‌కేగిరి ప్రతి ఒక్కరికి ధన్యావాలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో పోలీసులు గురుప్రసాద్, వేణుగోఫాల్, భక్తులు పాల్గొన్నారు.



జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

సూర్య



# రెడ్‌క్రాస్ సంస్థను బలోపేతం చేస్తాం

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : నంద్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటైన రెడ్‌క్రాస్ సంస్థను బలోపేతం చేయడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షురాలు రాజకుమారి అన్నారు. మంగళవారం రామకృష్ణ పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, కో ఆర్డినేటర్స్ హేమంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఎన్‌సిసి కమాండెంట్ అరవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని రెడ్‌క్రాస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లాలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను ఆమె కొనియాడారు. శ్రీరామకృష్ణ విద్యాసంస్థల నుంచి 60మంది విద్యార్థులు రక్తదానం చేయడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి



ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

దస్తగిరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇంకా బ్లడ్ స్టోరేజ్ సెంటర్స్, బ్లడ్ సెంటర్, సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్, డిజాస్టర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అందరూ సహకరించాలని తెలిపారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా కళాశాల సిబ్బంది విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడు ముందు ఉంటారని రెడ్‌క్రాస్ సంస్థకు ఎల్లవేళలా సహకరిస్తామని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ తరపున సూర్యమౌళి, ఆయుష్ యోగ సెంటర్, ప్రభాత్ కళాశాలలు, రామకృష్ణ విద్యాసంస్థలు, బేతంచెర్ల లైఫ్ యువనేత్ర, పలు సంస్థలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో కళాశాల మేనేజర్ ప్రగతిరెడ్డి, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ మారుతికుమార్, ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మద్దులేటి, నాగసురేంద్ర, యాకుబ్, ఉస్మాన్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా అభివృద్ధికి సహకరించండి

## - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పిటి సాయిప్రదీప్



కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి : కరువు సీమ కర్నూలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని, అలాగే యువతకు ఉపాధి కల్పించాలని, వలసల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా నివారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బిజెపి అధికార ప్రతినిధి పిటి సాయి ప్రదీప్ కోరారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబును ఓర్వకల్ ఎర్పోర్ట్ లో కలిసి పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేయాలని, రాయలసీమ యూనివర్సిటీ పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. అలాగే జిల్లాలో కబ్జాకు గురైన చెరువులను కాపాడేందుకు ప్రత్యేకచట్టం తీసుకురావాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయా విషయాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారని పేర్కొన్నారు.

# మంత్రాలయం రైతులను ఆదుకోవాలి

## - సీఎంకు సమస్యలను విన్నవించిన టీడీపీ ఇంఛార్జీ

## - సానుకూలంగా స్పందించిన సీఎం

మంత్రాలయం రూరల్,మేజర్ న్యూస్ : వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి విన్నవి ంచారు. మంగళవారం పత్తికొండ నియోజ కవర్గం పుచ్చకాయలమడ గ్రామానికి విచ్చేసిన సీఎం చంద్రబాబుకు రాఘవేంద్ర రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మంత్రాలయం సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించి మంత్రాలయాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలని విన్నవించారు. ముఖ్యంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టు తెచ్చి మూగులదొడ్డి, బసలదొడ్డి, మాధవరం, దొడ్డి సంబంధించి ప్రాజెక్టులను మరమ్మత్తులను చేసి సాగునీరు అందించాలని, అందుకయ్యే 4.56కోట్లు కేటాయించాలని కోరారు. ఎస్టీ బీసీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డిగ్రీకాలేజీని, కొత్త లిఫ్ట్ ఇరిగేషన్లను ఏర్పాటు చేయాలని విన్నవించారు. నాలుగు మండలాల్లో కొత్త రోడ్లు వేసి పాడైపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపించా లన్నారు. పశ్చిమ ప్రాంతమైన మంత్రాలయం నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్తున్నారని, ఉపాధి చూపించి వలసలను నివారించాలని ఆయన వినతిపత్రం సమర్పించారు. అందుకు స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు ఆయా మంత్రులకు, అధికారులకు మంత్రాలయం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.



చంద్రబాబుకు సమస్యలను వివరిస్తున్న రాఘవేంద్రరెడ్డి

# ఎమ్మెల్యే కోట్లను కలిసిన ఎక్సైజ్ సిఐ, ఎస్సైలు



డోన్, మేజర్‌న్యూస్ : డోన్ ఎక్సైజ్‌శాఖలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సిఐ, ఎక్సైజ్ ఎస్సైలు మంగళవారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డిని కలిసి, పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.



# విద్యుత్ కార్యాలయంలో వెంకటలక్ష్మమ్మ సేవలు మరువలేనివి

ఆలూరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు విద్యుత్ కార్యాలయం నందు గత కొన్నేళ్లుగా స్వీపర్,గార్డినర్ గా సేవలందించి సెప్టెంబరు 30 వతేదీన పదవీ విరమణ పొందిన గొల్ల వెంకటలక్ష్మమ్మ సేవలు మరువలేనివి అని వారి సేవలకు గుర్తుగా విద్యుత్ ఉద్యోగులు అందరూ వెంకటలక్ష్మమ్మ కు సన్మానం చేసి వారి రుణం తీర్చు కుంటున్నట్లు విద్యుత్ అధికారులు ఏ.ఈ. గురప్ప,లైన్ ఇన్ స్పెక్టర్ పంపాపతి, కలందర్, లైన్ మాన్ శంకరప్ప లు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన రోజు కూడా రోజులాగే తన విధులు ఉదయమే నిర్వహించిందని ఇప్పటికే తన ఉద్యోగ బాధ్యతలు అయిపోయాయని గుర్తించలేకపోయిందని అన్నారు. అలాంటి నిస్వార్థ సేవకురాలు వెంకట లక్ష్మమ్మ రుణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చు కోలేనిదని తన జీవిత కాలం కార్యాలయంలో సేవలు చేస్తూ తనకు ఎవరు చెప్పకముందే తానే ముందుగా తన విధులు నిర్వహించి అధికారులకు సహాయపడే గుణం ఉన్న వెంకట లక్ష్మమ్మ సేవలు చూసి మేము గర్వంగా ఇతర ఉద్యోగులకు చెప్పేవారమని అన్నారు. తనకు అనారోగ్యం ఉన్నా మాత్రలు వేసుకొని విధులు నిర్వహించిందని అలాగే పలు దేవాలయాలకు ఆర్థిక సహకారం అందించిందని అన్నారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుమారుడు రాజు యాదవ్, శంకర్, వంశీ, సత్య, భాష, మహాదేవ లు పాల్గొన్నారు.



పదవీవిరమణ చేసిన వెంకటలక్ష్మమ్మ కు సన్మానం చేస్తున్న విద్యుత్ అధికారులు

---

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన

# కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి



ఓర్వకల్లు మేజర్ న్యూస్ : కర్నూల్ కు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హైకోర్టు బెంచ్ ప్రతిపాదన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కర్నూలు జిల్లా బారాసోసియేషన్ అధ్యక్షులు జి కృష్ణమూర్తి ఓర్వకల్లు విమానాశ్రయంలో కలిసి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కి వినతి పత్రం అడ్వకేట్ కమ్యూనిటీకి భద్రత లేనందువలన ప్రతి అడ్వకేటుకు ఫ్యామిలీ మెంబర్స్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్సు ప్రవేశపెట్టాలని న్యాయవాదులకు ప్రభుత్వ రేటు ప్రకారం ఎక్కువ ఇల్లు మంజూరు చేసి కట్టించాలని అదేవిధంగా జార?డ్ తరహాలో 60 సంవత్సరాలు పైబడి అర్హులైన న్యాయవాదులకు పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రీనివాస్ బట్టు జిల్లా అధ్యక్షులు కేతు జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

### కె.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

# ముందస్తుగా దసరా పండుగ వేడుకలు





కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ : సకర్నూలు కె.వి.ఆర్ గార్డెన్ లోని కె.వి.ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తుగా దసరా పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ సాధు శ్రీనివాస రెడ్డి అమ్మ వారి విగ్రహానికి పూజలు చేసి అనంతరం మాట్లాడారు. దసర పండుగ గూర్చి తెలియజేస్తూ విద్యార్థులు నేటికాలంలో అల్లరి అనే రాక్షసునితో నిశ్శబ్దం అనే ఆయుధంతో యుద్ధం చేసి గొప్ప సంకల్పంతో అఖండ విజయం సాధించారన్నారు. మీరుకూడా జీవితంలోనే విజయం సాధించాలని తెలియజేసారు. అనంతరం చిత్రలేఖన పోటీలలో జాతీయ స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. FA1 లో ఉన్నత మార్కులు తెచ్చుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి అలంకరణలో నృత్యలో చేసి అందరిని అబ్బుర పరిచారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, కోఆర్డినేటర్ జయ, ఆర్ట్ టీచర్ బోయ శేఖర్, నూతన దేవి, విజయ, నాగ జ్యోతి, వహీధ, ఫాతిమా,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దెల దరువు

- మధ్య తరగతికే బరువు
- సిరులు కురిపిస్తున్న కాంప్లెక్స్‌లు
- భారమంతా సామాన్యుడిపైనే

**కోడుమూరు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో అంగల్లు, ఇండ్ల అద్దెలు విపరీతంగా పెరుగుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను ఆసరాగా చేసుకున్న ఇండ్లు, అంగల్ల అద్దెలను యజమానులు అమాంతంగా పెంచుకుంటూపోతున్నారు. దీంతో యజమానులు వేసే అద్దెల దరువుతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అద్దెల బరువు మోయలేక విలవిలాడుతున్నారు. కోడుమూరు నియోజకవర్గ కేంద్రం కావడంతో మండలంలోని గ్రామాల నుండే కాకుండా గూడూరు, బెల్గల్, గోనెగండ్ల, దేవనకొండ, కృష్ణగిరి, వెల్దుర్థి మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు అనేక మంది కోడుమూరులో నివాసముండటానికి,అదేవిదంగా వ్యాపారాలపరంగా సెట్ అవడానికి అధిక ప్రాధాన్యత నిస్తుంటారు. అంతేగాక కోడుమూరు పట్టణం అంటేనే కొత్తవారికే కలిసివస్తుందనే నానుడి కూడా ఉండడంతో వ్యాపారం పరంగా ఇక్కడ స్థిరపడడానికి ఇతర ప్రాంతాలవారు కూడా అధిక ప్రాధాన్యతనిస్తారు. దీంతో ఇక్కడి యజమానుల అంగల్లకు అడ్వాన్ లతోపాటు అద్దెలు కూడా విపరీతంగా పెంచుకుంటూపోతున్నారు.



ఈ చుట్టు, ముట్టు పరిసర ప్రాంతాలల్లో పనిచేసే ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగులతోపాటు పవన విద్యుత్ ప్లాంటులల్లో పనిచేసే కాంట్రాక్టర్లు, కార్మికులు కోడుమూరులో నివాసముండటానికి ముందుకు రావడంతో ఇక్కడి ఇంటి అద్దెలు విపరీతంగా ధరువేస్తున్నాయి. ఒకప్పుడు యస్ ఆర్ టి ,చిప్ప వీరభద్రప్ప, ఆకుల బాలరాజు, జీతూరి, శీలప్ప, చౌరెడ్డి కాంప్లెక్స్ లు మాత్రమే ఉండగా, ఇప్పుడు రాంబాబు కాంప్లెక్స్, హేమాద్రిరెడ్డి కాంప్లెక్స్, మద్దయ్య కాంప్లెక్స్,ఏసీ సత్యం కాంప్లెక్స్,రామ్మోహన్ గౌడ్ కాంప్లెక్స్, కరణమయ్య కాంప్లెక్స్, పరప్ప కాంప్లెక్స్, గ్రామపంచాయతీ కాంప్లెక్స్ షాధికానా కాంప్లెక్స్, సొసైటీ కాంప్లెక్స్, చంద్రయ్య కాంప్లెక్స్, ఎద్దుల కాంప్లెక్స్,యస్ యస్ వి కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి కాంప్లెక్స్,లకు విస్తరించాయి. రాష్ట్ర విభజన జరగడంతో పట్టణం లోని ప్రధాన రహదారులల్లో గల స్థలాలను ధనవంతులు కొనుగోలుచేసి ఎక్కువగా దుకాణ సముదాయాలను, నివాస సముదాయాలను నిర్మించారు. అవే నేడు యజమానులకు అడ్వాన్స్,బాడుగల రూపంలో డబ్బులు కాసే కల్పవృక్షాలుగా నెలకు వేల,లక్షల రూపాయలు గా సిరులు కురిపిస్తున్నాయి. వ్యాపారం కోసం రాజస్తాన్, గుజరాత్ రాష్ట్రాలనుండి వచ్చేవారు కూడా కోడుమూరు కు క్యూ కట్టడంతో ఇక్కడి అంగళ్లకు డిమాండ్ పెరిగింది. దీంతో కొందరి అంగళ్లకు అడ్వాన్స్ గా రు 1లక్షలనుండి నుండి, రు 2 లక్ష, నెలసరి బాడుగగా రు 20 వేల నుండి, దాదాపుగా రు 35 వేలు, ఇంటి బాడుగలు 3 నెలల అద్దె అడ్వాన్స్ గా రు, 5 వేలనుండి రు, 10 వేల వరకు వసూలు చేస్తున్నారు. అద్దెలకు ఇచ్చిన కొందరు యజమానులు బాడుగలకు వున్న వారిపై ఇష్టంసారంగా వ్యవహరిస్తూ వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం, దౌర్జన్యాలకు పాల్పడడం జరుగు తోంది . మరికొందరైతే మా అంగల్లో వున్నారు కాబట్టి ఇష్టం వున్న లేకున్నా తమ సరుకులనే వాడాలని లేకపోతే కాలిచేయ్యాలని బెదిరింపులకు గురిచేస్తున్నారు. అమాంతంగా అద్దెలను పెంచి ఇష్టం ఉంటే వుందు, లేకపోతే ఖాళీ చెయ్యాలని మొఖం మీదే చెప్పేస్తున్నారు. వ్యాపారస్థులు అద్దెల దరువు భారం కూడా సామాన్య ప్రజలపై పడి ఏది కొనడానికి వెళ్ళినా ఇక్కడ ఆగ్గిలా మండుతున్నాయి.

## అవ్వ,తాతలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చంద్రబాబు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం అవ్వ,తాతలకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పేదల ప్రభుత్వం తెలుగుదేశం అని మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపించారని ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఆలూరు మండలంలోని హులేబీడు గ్రామంలో ఎంపిడిఓ అల్లా బకాష్ అద్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అవ్వ,తాతలకు,వికలాంగులకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు కు 4వేల నుండి 15 వేల వరకు పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. అలాగే భూ హక్కు చట్టం అమలు చేసి పాసుబుక్కుల పై రాజముద్ర ముద్రించారని త్వరలో దీపం పథకం,ప్రతి మహిళకు నెలకు 1500 అందించడానికి కృషి



చేస్తున్నారని అన్నారు. పెన్షన్ పంపిణీ లో భాగంగా పత్తికొండ మండలం పుచ్చకాయల మాడలో చంద్రబాబు స్వయంగా పెన్షన్ ప్రజలకు అందించారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, కేశన్న, రాము యాదవ్, బాలరాజు, అంజి, హెూతూరప్ప, అంబన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

## క్రీడాభారతి ఆత్మకూరు డివిజన్ అధ్యక్షులుగా బిజ్జం సుబ్బారెడ్డి

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన క్రీడా భారతి కమిటీల ఎంపికలలో భాగంగా బండి ఆత్మకూరు రాఘవేంద్ర స్కూల్ కరస్పాండెంట్, నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిజ్జంసుబ్బారెడ్డి ఆత్మకూరు డివిజన్ క్రీడాభారతి అధ్యక్షుడు గా ఎంపికయ్యారు. నంద్యాల రామకృష్ణ విద్యాసంస్థల అధినేత క్రీడాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నంద్యాల శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత క్రీడాభారతి అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన జరిగిన క్రీడా భారతి కమిటీ ఎంపిక లో భాగంగా ఆత్మకూరు డివిజన్ క్రీడా భారతి అధ్యక్షుడు గా బిజ్జం సుబ్బారెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా బిజ్జం సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో క్రీడాభారతి కమిటీలు నియమించడం జరుగుతుందని, ప్రతి గ్రామంలో క్రీడలలో ప్రతిభ



కలిగిన యువతీ యువకులను గుర్తించి వారికి క్రీడలలో రాణించి మంచి గుర్తింపు వచ్చే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల లలో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలను అలవాటు చెయ్యడంతో పాటు వారిని ప్రోత్సాహంచడం ద్వారా మానసికంగా ఉల్లాస వంతులుగా, శారీరక సౌష్టవంగా ఆరోగ్యవంతులుగా ఉండటమే కాకుండా సమాజంలో గుర్తింపు పొందడానికి క్రీడలలో రాణించే ప్రతిఒక్క యువతీ యువకులు వారి భవిష్యత్ కు బంగారు బాటగా దోహదపడే విధంగా క్రీడాభారతి కమిటీలు అన్ని అసెంబ్లీలలోని మండలాల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆత్మకూరు డివిజన్ లోని క్రీడాకారులకు ఇది మంచి శుభపరిణామము అని బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ 25వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**కర్నూలు రూరల్ మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ 25వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మరియు టీఐపీలు, ఫ్రాంచైజీలు బీజనరల్ మేనేజర్ జి.రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మేము సైతం సమాజ అభివృద్ధికి నాణ్యమైన టెలికాం సేవలను అందిస్తామని ఉద్యోగులందరూ నినాదాలు చేస్తూ ప్రకాష్ నగర్ లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి ర్యాలీ మొదలయ్యి మున్సిపల్ ఆఫీసు మీదుగా కొండారెడ్డి బురుజు, పెద్దపార్కు, రాజ్‌విహార్, కలెక్టర్ కార్యాలయం వరకు కాలినడకన ర్యాలీ చేశారు. ఫ్లకార్డ్స్, బ్యానర్స్ మరియు కరపత్రాలు పంచుతూ పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, కప్రజలందరికీ బిఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తయ్యాయి. పట్టణ ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామాలకు, కొండ ప్రాంతాలకు కూడా టెలికాం సర్వీసులను విస్తరిస్తూ సుస్థిర సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉన్నది. 2000 సంవత్సరంలో (1-10-2000) బిఎస్ఎన్ఎల్ ఆవిర్భావం కాకముందు భారతదేశంలో టెలికాం సర్వీస్‌లను డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ ద్వారా ఎటువంటి




లాభా పేక్ష లేకుండా అన్ని ప్రాంతాలను టెలికమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అనుసంధానం చేయడం జరిగింది. బిఎస్ఎన్ఎల్ ఏర్పాటు తర్వాత కూడా నాణ్యమైన సేవలను అతి తక్కువ ధరల్లో అందజేస్తున్నామని చెప్పారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రాయింగ్ కాంపిటీషన్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో సుమారు 2100 విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గురు విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.రాజేశ్వరరావు, ఐ.ఎఫ్.ఏడి శ్రీలత, ఏజీఎం ఆపరేషన్ పి. శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి.శ్రీను నాయక్, ఏజీఎం డోన్ జి.నారాయణస్వామి, ఏజీఎం మొబైల్ ఇన్స్టాలేషన్ ఎన్.చంద్రశేఖర్,ఏజీఎం ట్రాన్స్మిషన్ జి.వి.మురళీకృష్ణ, ఏజీఎం ప్లానింగ్ వి.జాన్సన్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని ఎన్.ఆర్ పేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఎన్.ఆర్ పేటలో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పెరిగిన పింఛన్లతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సెలవు ఉంటే ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ చేస్తామని అవ్వా తాతలకు భరోసా ఇచ్చామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను మంత్రి టి.జి భరత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు, టిడిపి నేతలు పాల్గొన్నారు.



## బి.సి దంపతులకు శ్రీశైల దసరా ఉత్సవాల ఆహ్వానం



బి.సి దంతపలుకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీశైలం శ్రీ భమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున దసరా మహోత్సవం సందర్భంగా బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆహ్వానాన్ని అందించడం జరిగింది. మంగళవారంనాడు శ్రీశైలం దేవస్థాన పండితులు బి.సి దంపతులను కలిసి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని వారికి ఆహ్వానం అందించడం జరిగింది.

## త్వరలో అర్హులకు నూతన పింఛన్ అందిస్తాం

### గౌరుచరితా రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సామాజిక ఫింక్షన్ ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా నగరంలోని నిర్మల్ నగర్ లో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితా రెడ్డి,వార్డు ఇంచార్జి మాధవస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఫింక్షన్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా గౌరుచరిత రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తున్నామని,త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్ల పథకాలు అమలు చేస్తామని తెలిపారు. అర్హులైన వారికి త్వరలో నూతన ఫింక్షన్ ఇస్తామని అనర్హులను తొలగిస్తామన్నారు. 34వ వార్డు నిర్మల్ నగర్ తెదేపా ఇంచార్జ్ మాదవస్వామి మాట్లాడుతూ తమ కాలనీలో ఎమ్మెల్యే ఫింక్షన్ లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్మల్ నగర్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు పురంషోత్తం రెడ్డి,పార్వతమ్మ, సాల్కాపురం దేవేంద్ర రెడ్డి, ప్రభాకర్ చౌదరి,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పలు క్రీడల్లో గోనెగండ్ల మోడల్ స్కూల్ ద్యార్థుల ప్రతిభ

**-పరుగుపందెం, లాంగ్ జంప్, హాకీ, త్రోబాల్ తోపాటు పలుక్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గోనెగండ్ల మోడల్ స్కూల్ లో సీనియర్ ఇంటర్మీడియట్‌లో చదువుతున్న విద్యార్థులు తమ ప్రతిభను కనపరచి పలు క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షహినా పర్విన్ తెలిపారు.ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి జరిగి పోటీలలో గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారన్నారు.మహేంద్ర 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 200మీటర్ల పందెంలో రెండవ స్థానం లో నిలిచారన్నారు. 100 మీటర్ల పరుగు పెందెంలో ఖాసీం ముడోస్థానం లో నిలిచారని ముస్తాఫా లాం గజంప్లో మూడో స్థానంలో, క్రికెట్లో ఓంకార్, హాకీలో బాబు, బ్యాడ్మింటన్లో నరేంద్రనాయుడు, శేషన్న, త్రోబాల్లో గణేష్,లు జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఆమె తెలిపారు. అలాగే మండల స్థాయి సైన్స్ చక్రముఖి పరీక్షలలో శ్రీకాంత్, ఇంతియాజ్, భాస్కర్లు ప్రతిభ కనపరచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. అన్నిరం గాలలో అభివృద్ధి పదంలో నడుస్తున్న విద్యార్థులను పాఠశాల సిబ్బంది మంగళవారం అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


గేమ్స్ ఫెడరేషన్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

# ఎస్ డిఆర్ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ శివారులోని ఎస్ డి ఆర్ వరల్డ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఛైర్మెన్ ఎస్ . కొండా రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ శేఖర్ హాజరయ్యారు.విద్యార్థులు దశావతారాల రూపంలో చేసిన ప్రదర్శన కనువిందు కలిగించింది. ఎంతో అద్భుతముగా దశావతారాలలో విద్యార్థులు ఒదిగి నిజముగా దేవతలు పైనుంచి దిగి వచ్చారా అన్నట్లుగా ప్రదర్శించారు. అనంతరం స్కూల్ ఛైర్మెన్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని అందరూ భక్తి శ్రద్ధలతో నడుచుకోవాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు పెట్టుకోవాలి..పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల జరుగుతున్న దొంగతనాలను అరికట్టడానికి ప్రతి బంగారం దుకాణ యాజమాన్యాలు ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో బంగారం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బంగారం దుకాణ యజమానులు అందరూ కలిసి ఒక ప్రైవేట్ సెక్యూరిటి గార్డును నియమించుకోవాన్నారు. ఏవైనా డబ్బులు బంగారు తీసుకొని వెలుతున్న సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకొని సరైన భద్రతతో తీసుకొని వెళ్లాలన్నారు. దుకాణంలో నమ్మకస్తులైన వ్యక్తులనే గుమాస్తాలుగా పెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో పట్టణ బంగారం వ్యాపారస్తులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ

# వరద బాధితులకు రూ.42వేల విరాళం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం బనగానపల్లె పట్టణానికి చెందిన నాలుగు ఉర్దూ పాఠశాలల విద్యార్థులు సేకరించి విరాళాలు 42వేల రూపాయల చెక్కును మంత్రి బి.సి జనార్థన్ రెడ్డికి అందజేసి వారి ద్వార ముఖ్యమంత్రి సహాయ నిధికి అందివ్వడం జరిగింది.



# రైతుల సమస్యలు తీర్చేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలు తీర్చేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఫణేశ్వర్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని చెలిమిళ్ళ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వనరుల అధికారి హేమలత పాల్గొని రబీ పంటలో సాగు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు శనగ మినుము విత్తనాలను శుద్ధి చేసుకోవాలని తెలిపారు. మినుములలో ప్రధాన మినుములలో కండపు ఈగ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ చంద్రారె డ్డి, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# మధ్యంతరభృతి ప్రకటించాలి


సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన పిఆర్‌టియు నాయకులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని రాష్ట్ర పిఆర్‌టియు కౌన్సిలర్ బి.రవీంద్రారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన ఎంతో కాలంగా పెండింగులో ఉన్న సరెండర్ లీవ్స్,ఏపిజిఎల్ఐ,డిఏ,ఎరియర్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు. 11వ పిఆర్‌సి అమలు సందర్భంలో జరిగిన నష్టాన్ని 12వ పిఆర్‌సిలో సరిదిద్ది న్యాయం చేయాలన్నారు. కొత్త పిఆర్‌సి 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సి ఉన్న నేటికి అమలు కాలేదని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా సానుకులంగా పై విషయంలపై ప్రభుత్వం స్పందించి, వాటి అమలుకు చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.పిఆర్‌టియు జిల్లా కౌన్సిలర్ నారాయణమూర్తి, నరసింహరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, దాదాపీర్, సూర్యం, సహదేవరెడ్డి, మాబు భాష, శ్రీనివాసలు,మద్దిలేటిరాజు హరిహరనాధరెడ్డి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ పోటీలలో శ్రీసుధ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** ఇటీవల కర్నూల్‌లో బిఎస్ఎన్ ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించి న జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలలో డోన్ శ్రీసుధ సిబిఎస్ ఈ స్కూల్ విద్యార్థిని శ్రీ కృతి ఉత్తమ ప్రతిభ కనపరిచి రెండవ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం శ్రీసుధ యాజమాన్యం కర ణం సూర్యనారాయణ,సుదర్శన్‌లు చిన్నారి కృతికి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా 35 పాఠశాలల కు చెందిన 3098 మంది పోటీలో పాల్గొన్న తీవ్ర పోటీలో కృతి రెండవ బహుమతి సాధించటం సంతోషంగా ఉందన్నారు.



# 15 ఏళ్ల జల ప్రళయం .. నెరవేరని పునరావాసం కలలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తుంగభద్ర జల ప్రళయానికి 15 ఏళ్లు నిండిపోయాయి.. నాటి నుండి నెరవేరని పునరావాసం కలిపిస్తారన్నది కలలుగా మిగిలింది.. ఏళ్లు గడుస్తున్నా కనీసం గూడు ఏర్పాటు చెయ్యలేని పాలకులు .. బతుకు చిద్రంగా .. భయం భయంతో జీవితాలే నెట్టుకొస్తూన్న వరద భాదితులు .. నాటి నుండి రాష్ట్రంలో నాలుగు ప్రభుత్వాలు మారాయి కాని వరద బాదితుల తలరాతలు మారలేదు.. కనీసం తల దాచుకోవడానికి కూడా గూడును నోచుకోలేదు.. ప్రభుత్వాల తీరుతో ఒక్కో ఊరు కథ వింటే వారు పడుతున్న దుర్భర జీవితాలే మఖ చిత్రంగా కళ్లకు కనిపిస్తాయి.. 15 ఏళ్ల జలప్రళయంపై ' సూర్య ప్రత్యేక కథనం..

ఉమ్మడి కర్నూలు జిల్లాలోకౌతాళం మండలం నదిచాగి, గుడికంబాళి, మెలిగనూరు, కందుకూరు, నుండి తూర్పు దిశగా ఆత్మకూరు మండ లం బట్టువారి పల్లె వరకు 32 గ్రామాల్లో వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి.. నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొనిజేటి రోసయ్య 32 గ్రామాలను పునరావాసం కల్పించాలని , అందుకు సంబందించిన భూ కొనుగోలు, ఇంటి నిర్మాణాలు చేపట్టె చర్యకు పునాదులు వేశారు. ఒక్కో వరద బాదితునికి రూ. 1. 10 లక్షలతో పునరావాసం కల్పించేందుకు నిధులు విడుదల చేసి ఏపి గృహనిర్మాణ సంస్థకు బాధ్యతలు అప్పగించింది..వాటితో పాటు మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు అందించింది.. అయినా 2010 నాటికి సంపూర్ణంగా పునరావాసాలు కల్పించి వరద బాధితులను ఆదుకుంటారని ఆశించిన వరద బాదితులకు నేటికి గూడులేక తాత్కాలిక షెడ్డుల్లో జీవితాలు గడుపుకుంటూ పోతున్నారు.. విషపురుగులతో సహజీవనం చేసి తనువు చాలిస్తున్న ఘటనలు కొక్కొల్లలు.. జిల్లాలో కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం, సి. బెళగల్, గూడూరు, కర్నూలు, బ్రాహ్మణ కొట్కూరు, నందికొట్కూరు, కొత్తపల్లె, ఆత్మకూరు మండలాల్లో 32 గ్రామాలకు పునరావాసం కల్పించ తలపెట్టినా 15ళ్లు గడిచినా లక్ష్యం నెరవేరడంలేదు.. సాటి మానవుడిపై ప్రభుత్వాలకు కనికరం కూడా చూపడంలేదు..

**నాడు కొద్దిపాటిగా ఆదుకున్న స్వచ్ఛంద సేవకులు.. :** జిల్లాలో వరద బాదితులను ఆదుకున్న విషయంలో ప్రభుత్వానికన్నా స్వచ్ఛంద సంస్థలదే పై చెయ్యి అని చెప్పడంలో అతిసయోక్తి లేదు.. కొన్ని పల్లెల్లో వరద పునరావాసాలు కల్పించడంతో అనంతపురం జిల్లా లోని ఆర్‌డిటి సంస్థ, టివి -9 సంస్థలు చేదోడుగా నిలిచి ప్రలి ఒక్కరికి వారు ఎంపిక చేసేకున్న గ్రామాలను అన్ని హంగులతో పునరావాసం అందించారు. నిరాశ్రయులు అయిన వరద బాధితులను ఆదుకున్న ఘనతను కూడా దక్కించుకున్నారు. నాడు వారి ఆకలి కేకలను తీర్చడంలో కీలక భూమిక పోషించిన వారిలో నిలింది కూడా అనేకమైన స్వచ్ఛంద సంస్థలు అనే దానిలో అతిసయోక్తి లేదు.

**ప్రభుత్వం చేసింది ఏమిటి అంటే.. :** 2009 తుంగభద్ర వరదల్లో కొట్టుకుపోయిన గ్రామాల్లో జిల్లాలో 32 గ్రామాలను ఎంపిక చేసుకుని భూ సమస్యను తీర్చేసింది.. అధికారులపై పెట్టిన బాధ్యతను వారు పెడ చెవిన పెట్టినా పట్టించుకోకుండా ఇళ్ల నిర్మాణం కోసం అందించిన నిధులను వెనక్కు తీసుకుందా.. అంతేకాక ఒకటి రెండు గ్రామాల్లో నెలకున్న భూ సమస్యను కూడా తీర్చ లేకపోయింది.. నేటికి 15 ఏళ్లు గడిచి పోయినా తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుంది.. దీంతో నాడు రోడ్డున పడిన జీవితాలు నేటికి అలానే రోడ్డుపైనే బతుకు బండి లాగిస్తూ చావు అయినా .. బతుకు అయినా అక్కడే అంటూన్నారు.. అయినా పాలక పక్షాలకు, ప్రతిపక్షాలకు చీమ కుట్టినట్టు కూడా లేదు..

**వలస పక్షలం ఎన్నడు ఊరు చేరుతామో .. :** నాడు వరద చేసిన గాయానికి ఉన్న ఇళ్లు కొట్టుకుపోయి బతుకు జీవుడా అంటూ వలస పట్టిన జనం నేటికి ఇంటి వసతులు లేక వలస వెళ్లిన పక్షులం ఎన్నడు ఊరు చేరుకుంటామో అని పుష్కరకాలంగా ఎదురు చూస్తూనే ఉన్నారు.. సమీపంలోని గ్రామాల్లో కొందరు తల దాచుకుంటు ఉంటే.. కొందరు బతుకులు బారమై పట్టణాలకు చేరుకుని చిద్రమైన బతులకులను నడుపుకుంటున్నారు.. అద్దెలు బారెడు అయిన తప్పని సరిగా జీవన సాగించే ధిశలో అష్టకష్టాలకు లోనౌతున్నారు. ఇక నందవరం మండలంలో నదీకైరవాడి గ్రామంలో భూ సమస్య పరిష్కారం జరగలేదు.. నాగులదిన్నె గ్రామంలో పునరావాస కాలనీలో పూర్తి కాని ఇళ్ల కారణంగా చేనేత కార్మికుల బతుకులు వర్ణనాతీతంగా మారాయి.. ఇలా 15 ఏళ్లగా ఇలా వరద బాధితులు పడుతున్న అవస్థలను తీర్చేందుకు పాలకులు ఇప్పటికైనా చర్యలు చేపడతారని వేచిచూద్దాం..

**దర్జాగా ప్లాట్లు కాజేస్తూ.. అధికారలు సహకరిస్తూ..! :** వరద బాదితులకు అందించిన పట్టా స్థలాల్లో దౌర్జన్య పరులు దర్జాగా కాజేస్తూ వస్తున్నారు.. ఆలస్యం అమృతం విషం అవుతుంది అంటే ఇదేనేమో.. నకిలీ పట్టాలతో రాజ్యమేలుతూ నందవరం మండలంలోని నాగులదిన్నె పునరావాస కాలనీలో దొంగల రాజ్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నా అధికారం ఏపార్టీ వారిది అయితే వారిదే అందెవేసిన చెయ్యిగా పెదల స్థలాలను దోచుకుని దౌర్జన్యంగా కట్టడాలకు పాఊల్పడటం ఒక వంతు అయితే నిజమైన లబ్ధిదారులపైనే కోర్టులో కేసులెయ్యడం ఓ వింతగా మారిపోయింది..

సూర్య



జగన్ మాట తప్పాడు...

# చంద్రబాబు మాట నిలబెట్టాడు

## – పింఛన్ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది
## – మంత్రి ఫరూక్



పింఛన్లను పంపిణీ చేస్తున్న న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నంద్యాల నియోజకవర్గం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఖలీల్ టాకీస్ పక్క సందులో నాలుగో నెల ఇంటివద్దకే వచ్చి 1వ తేదీన పింఛన్‌ను మంత్రి ఫరూక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది పించన్ ఎంత వస్తుంది సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఇచ్చిన మాటన్ని తప్పి జగన్‌మాట, మడమ తిప్పేసారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచాడని రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడవడం మొదలుపెట్టాడన్నారు. ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. గత ఐదేళ్ళ జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైనా ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. టీడీపీ వంద రోజుల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటి యాక్ట్ రద్దు, తదితర వాటిని కల్పిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, డాక్టర్ బాబన్, 12వ వార్డు కౌన్సిలర్ కండె శ్యాంసుందర్‌లాల్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, ఇసుక చాంద్, చంద్రశేఖర్, బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్త, చిన్నవుశేని, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల సవరణకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను

# పూర్తి చేయండి : కలెక్టర్



జిల్లా కలెక్టరేట్‌లో వీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఓటర్ల సవరణకు స్వీకరించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తన కార్యాలయం నుంచి ఓటర్ల సవరణ ప్రక్రియ 2025పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో పద్మజ, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఓటర్ల ఇంటింటి సర్వే ప్రక్రియ 99.07శాతం పూర్తయిందని వివిధ ఫారంకు సంబంధించి 4,488క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల హేతబద్దీకరణ సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామని ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 10, నంద్యాల నియోజకవర్గంలో 5 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి బి.సి

## – పింఛన్‌ల పంపిణీలో పాల్గొన్న బి.సి జనార్ధన్‌రెడ్డి



పింఛన్ అందజేస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారంనాడు ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో ఫించన్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. వారు గ్రామానికి చేరుకోగానే తెలుగుదేశం పార్టీ నాయకులు పి.వి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బి.సి ఫించన్‌లను లబ్దిదారుల ఇంటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని గత ప్రభుత్వం ఫించన్ పెంపును 5సంవత్సరాలపాటు వాయిదాల పద్దతిలో ఇవ్వడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3వేల ఫించన్‌ను 4వేలు చేయడంతోపాటు 3వేల రూపాయలు అదనంగా అందించామని ఇవేకాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంగన్న, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో విజయవాడ పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు విమానాశ్రయానికి 12 గంటల 35 నిమిషాలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అధికారులు జాయింట్ కలెక్టర్ బి నవ్య మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరూక్ ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి జయసూర్య బొగ్గుల దస్తగిరి జయ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు మాంద్ర శివానందరెడ్డి గౌరువెంకట్ రెడ్డి, డి విష్ణువర్ధన్ రెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టిడిపి యూత్ ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ కుమార్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న వెంకటస్వామి, కర్నూల్ పార్లమెంట్ బీసీ సంఘంఅధ్యక్షుడు సత్రం రామకృష్ణ



ఆర్డిఓ శేషి రెడ్డి ఏర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, మండల అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్లో 1: 15 నిమిషాలకు బయలుదేరి వెళ్లారు.

**సాదర వీడ్కోలు :** పత్తికొండ మండలం పుచ్చకాయల మాడాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ముగించుకొని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి కి జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్యేలు ఆర్డీవో డి.ఎస్.పి శ్రీనివాస్ ఆచారి టిడిపి నాయకులు వివిధ పార్టీ నాయకులు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక విమానంలో 5:15 నిమిషాలకు ఓర్వకల్లు విమానాశ్రయం నుండి బయలుదేరి వెళ్లారు.

డీఎస్సీ అభ్యర్థులకు

# నిరుద్యోగులకు, యువతకు సీఎం గుడ్‌న్యూస్



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ :** పింఛన్ల పంపిణీలోభాగంగా ప్రజావేదిక కార్యక్రమం పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. పింఛన్ల కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, డిఎస్సీ అభ్యర్థులకు డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించి ఉద్యోగ, అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. డిఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్ తెలిపారు. నిరుద్యోగులకు, యువతకు దాదాపు 2లక్షల ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. ఉపాధి కల్పనలోభాగంగా, వర్క్ ఫ్రం హోం ఇంటి దగ్గరే ఉండి ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

# కంచె ఏర్పాటు చేశారు

## – సూర్య కథనానికి స్పందన



కంచెను పరిశీలిస్తున్న ఎ.ఈ

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉయ్యాలవాడ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు ప్రహరీ మరిచారు అని సూర్య ప్రతికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ చుట్టుప్రక్కలకు విద్యార్థులు కానీ, మరెవరు కానీ రాకుండా, ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నామని ఎ.ఈ చిన్న గుర్రప్ప తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సొసైటీ బ్యాంకులో ఉద్యోగులే...

# దొంగలయ్యారు

- దాదాపు రూ. 80 లక్షలు దోచేసిన క్యాషియర్, పాసింగ్ అధికారి రంగయ్యలు
- నెలరోజులుగా స్ట్రాంగ్ రూమ్‌లో సాగిన దోపిడి
- విచారణ చేపట్టిన జిల్లా ఛీఫ్ మేనేజర్ సౌజన్య కీర్తి
- ఇద్దరు ఇంటి దొంగలపై సస్పెండ్ వేటు, క్రిమినల్ కేసుకు రంగం సిద్ధం



పాసింగ్ అధికారి రంగయ్య

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సహకార సొసైటి బ్యాంకు ద్వారా రైతులతో పాటు ఖాతా దారులకు మెరుగైన సేవలందిస్తు మెప్పుపొందాల్సిన బ్యాంకు ఉద్యోగులు కంచె చేనును మేసిన చందాన ఇద్దరు ఉద్యోగులు బ్యాంకు సొమ్మును కాజేసి ఇంటి దొంగలుగా మారిన సంఘటన ఆత్మకూరు పట్టణంలో చోటు చేసుకుంది. ఆ ఇద్దరు ఉద్యోగులు ఇంటి దొంగలను ఈశ్వరు కూడా పట్టలేడనుకున్నారో ఏమో తెలియదు కాని సొసైటి బ్యాంకులో మాత్రం ఇంటి దొంగలను పట్టేశారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు జిల్లా సహకార సొసైటి బ్యాంకు నందు దాదాపు 80 లక్షల రూపాయలను క్యాషియర్‌గా పనిచేస్తున్న అల్తాఫ్ హుశేన్, పాసింగ్ అధికారి రంగయ్యలు కుమ్మక్కై మేనేజర్‌కు అనుమానం రాకుండా స్ట్రాంగ్ రూము నుంచి డబ్బును దొంగలించారు. నెలరోజుల పాటు దొంగతనానికి పాల్పడుతూ నెలరోజుల్లో దాదాపు 80 లక్షలు కాజేశారు. స్ట్రాంగ్ రూములో నగుదు తక్కువగా ఉన్నట్లు గమనించిన మేనేజర్ ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయడంతో వీరిపై రహస్యంగా




ఆత్మకూరు సహకార సొసైటి బ్యాంకు

విచారణ జరిపించారు. జిల్లా చీఫ్ మేనేజర్ సౌజన్య కీర్తి విచారణలో క్యాషియర్ అల్తాఫ్ హుశేన్, పాసింగ్ అధికారి రంగయ్యలు తామే డబ్బును కాజేసినట్లు తే లింది. దీంతో వెంటనే ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇదిలా ఉంటే భారీ మొత్తంలో నగదు స్ట్రాంగ్ రూము నుంచి స్వాహా అవుతుంటే నిర్లక్ష్య వహించిన మేనేజర్ పులిరాజుకు ఉన్నతాధికారులు సంజాయిషి చారిచేశారు. ఇదిలా ఉంటే ఈవిషయం తెలియని రైతులు, ఖాతాదారులు యధావిధిగా బ్యాంకుకు రావడంతో తాళం వేసి ఉండడాన్ని చూసి ఆశ్చర్య పోయారు. ఖాతాదారులు రద్దీ పెరగడంతో బ్యాంకును తెరిచి లావాదేవీలను కొనసాగించారు.



క్యాషియర్ అల్తాఫ్ హుశేన్